ఉపాధి పనుల్లో పురోగతి కనబరచాలి

- అన్ని ఆవాసాలలో పనులు జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలి
- నిర్దేశించినలక్ష్యానికి అనుగుణంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ జె నివాస్

విశాలాంధ్ర - కాకినాడ : జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి జిల్లాలో అన్ని పంచాయతీలతో పాటు అన్ని ఆవాసాలలో పనులు జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడ్డి వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుండి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జె నివాస్, వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. జాతీ య ఉపాధి హామీ పనులు, పనిదినాలు, తాగునీటి సరఫరా, వేసవిలో విద్యుత్ సరఫరా, తదితర ఇతర ప్రాధాన్యత అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సీఎస్ జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులలో పురోగతి కనబరచాలన్నారు. ఉపాధి కూలీల దినసరి వేతనం రూ.272 నుంచి రూ.300 పెరిగిన నేపథ్యంలో అధికారులు ఉపాధి కూలీల సంఖ్య, పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధి కూలీలు వడదెబ్బ గురికాకుండా పని సమయం ఉదయం 6 గంటల నుంచి 10:00 గంటల వరకు ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో తాగునీరు సమ స్య తలెత్తకుండా, వేసవి దృష్ట్యా విద్యుత్ సమ స్యలు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో తిప్పేనాయక్, డ్వామా పీడీ వెంకటలక్ష్మి, డీపీవో కె భారతి సౌజన్య, ఏపీఈపీడీసీఎల్ ఈఈ జి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీనివాసు, కాకినాడ నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్యకుమారి పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : స్థానిక టిటిఆర్ నగర్ బైపాస్ నందు ముమ్మిడివరం నియోజవర్గ జన సేన పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎన్డీఏ కూటమి అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుంచి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, దోచు కోవ డం, దాచుకోవడం మాత్రమే జరిగిందని, ప్రతి పనికి స్థానిక ఎమ్మెల్యేకి పైకం చెల్లించాలని లేకపోతే వారికి పని జరగదని వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాని సాగనం పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈఎన్డీఏ కూటమిలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలోని అందరూ తనకు సమానమేనని పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, గోల కోటి దొరబాబు, తాడి నరసింహారావు, గుద్దటి జమ్మి, గోదాసి పుండరీష్, అత్తిలి బాబురావు, దూడల స్వామి, రంబాల రమేష్, ముత్యాల జయలక్ష్మి, మోక బాలప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మరలా వైసీపీకే పట్టం కట్టండి : తానేటి వనిత

విశాలాంధ్ర - నల్లజర్ల : నల్లజర్ల మండలం కృష్ణమ్మ గూడెం అనంతపల్లి గ్రామాల్లో హోమ్ మినిస్టర్ తానేటి వనిత గడపగడపకు చీకట్లో కూడా తిరుగుతూ అందరిని కూడా ఆకర్షిస్తూ మరల జగనన్నను గెలిపించాలని రెండు గుర్తులు ఉంటాయి రెండు బటన్స్ నొక్కాలని ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని ప్రతి ఒక్కరు కూడా తెలియజేస్తూ ఇంటింటా ప్రచారం కొనసాగించారు. జగన్మోహన్ రెడ్డి చేసిన కార్యక్రమాలు అన్నిటిని కూడా వారికి వివరిస్తూ జగనన్నను ఆశీర్వదించండి అని మరల వైసీపీకే పట్టం కట్టండి అని ప్రజలను కోరారు. వనిత వెంట వైసిపి కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వనరులు ఉన్న అభివృద్ధి లేదు

విశాలాంధ్ర - రౌతులపూడి : రౌతులపూడి మండలంలోని రాజవరం గంగవరం గుమ్మరేగుల గ్రామాలను ప్రత్తిపాడు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి న్యాయవాది యునైటెడ్ మానవ హక్కుల సంరక్షణ కౌన్సిల్ జాతీయ లీగల్ కార్యదర్శి అయినా పిల్లి బలరామ్ గడపగడపకు కరపత్రాలు పం చుతూ ప్రచారం చేపట్టారు. ఈ నియోజకవర్గ సంక్షేమం, అభివృద్ధిలో వెనుకబడి ఉండుట చాలా వేదనకరమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. నియోజకవర్గంలో అనేక వనరులు ఉన్నప్పటికీని ఈ నియోజకవర్గ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రతి గ్రామాన్ని నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారన్నారు. ప్రజాప్రతి నిధులు ప్రజలకు సంబంధం లేకుండా ప్రతి వనరులను వారికోసం వారి అభివృద్ధి కోసమే ఈ నియోజకవర్గాన్ని వేదికగా మార్చుకున్నారని గత పాలకులపై విరుచుకు పడ్డారు. ఈ నియోజకవర్గంలో ఉన్న వనరులను ప్రజలు భాగస్వామ్యం చేసి వారిచే ఖర్చు చేస్తూ స్థానికులకు తప్ప ఇతరులకు కేటాయింపులు లేకుండా మధ్యవర్తిత్వం లేకుండా ప్రజలను నేరుగా ప్రజాప్రతినిగా మమేకం కావడమే కాకుండా స్థానిక యువత నిరుద్యోగులను బలో పేతం చేసి ఈ నియోజకవర్గము సమస్యలన్నింటినీ పూర్తి నిర్మూలన చేయాలని బలరామన్నారు. అభివృద్ధి పనులు అమలు జరగాలంటే ఓటును వేయాలని ఆయన తెలిపారు. స్వతంత్ర పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలు ఆయన వెంట పాల్గొన్నారు.

ప్రజా మద్దతుతో విజయం సాధిస్తా : వీరబాబు

విశాలాంధ్ర - సీతానగరం : ప్రజా మద్దతుతో విజయం సాధి స్తానని సీపీఐ ఎమ్ఎల్ ఎమ్మెల్యే అభ్యర్థి పలివెల వీరబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెదకొండేపూడి, చీపురు పల్లి గ్రామాల్లో వీరబాబు పాద యాత్ర చేస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సంద ర్భంగా వీరబాబు మాట్లాడుతూ బుడుగు బలహీన వర్గాలకు ఆదాయం పెంచే విధం గా పథకాలను ప్రవేశపెడతామని అన్నారు. పేదల అందరికీ హరహతే ప్రామాణికంగా ఇళ్ళ స్థలాలు కేటాయిస్తామని అన్నారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తాననన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

విశాలాంధ్ర - గోపాలపురం : సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని టీడీపీ కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు కోరారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మన ఇంటికి మన మద్దిపాటి అనే కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సంద ర్భంగా కొవ్వూరుపాడు పలు గ్రా మాల్లో పర్యటించి ఓటర్లను నేరుగా కలుసుకున్నారు. రాష్ట్రాన్ని అభి వృద్ధి చేసిన తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడును మరల ముఖ్యమంత్రిగా చేసి ఎన్డీఏ కూట మిని అధికారంలోకి తీసుకు రావా లని కోరారు. ఈ సందర్భంగా కొవ్వూరుపాడులో ఆయన మాట్లాడుతూ టీడీపీ మేనిఫెస్టో గూర్చి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజక వర్గ ఇన్చార్జి సువర్ణరాజు, బిజెపి మం డల అధ్యక్షుడు శ్రీనుబాబు, మం డల పార్టీ అధ్యక్షుడు సత్యనారా యణ, మేరాసాహెబ్, రమేష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE AGENT TO THE GOVERNMENT (DISTRICT COLLECTOR), BHADRADRI-KOTHAGUDEM DISTRICT AT KOTHAGUDEM.
H.M., O.P.,NO. 42 OF 2023

విట్నెస్:
శర్రి మంజుల, (ఆధార్ నంబర్. 6849 2683 5988) భర్త: వీరరాఘవరెడ్డి, తండ్రి: సబ్బెల్ల వెంకటరెడ్డి, వయసు: 35 సం. వృత్తి : గృహిణి, నివాసం: ఇంటి నెంబర్ 9-1-99/6 మెడికల్ కాలనీ, భద్రాచలం గ్రామం, మరియు భద్రాచలం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ... వాది

మరియు

శర్రి వీరరఘువరెడ్డి, (ఆధార్ నెంబర్ 680305026498) తండ్రి:రామారెడ్డి, వయసు: 41 సం. వృతి: వ్యాపారం, నివాసం: ఇంటి నెంబర్ 1-124 గణపతినగరం, అర్తమూరు గ్రామం, మండపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా. ... ప్రతివాది

నోటీసు

ఇందుమూలముగా ప్రతివాదికి తెలియపరచునది ఏమనగా నీ భార్య శర్రి మంజుల పైన తెలిపిన కోర్ట్ నందు విడాకుల కొరకు దావా వేసినారు. మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినాను తీసుకొనలేదు. కావున పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియపరుస్తున్నాం. విడాకుల కేస్ ది.26-4-2024న మధ్యాహ్నం సమయం 3 గంటలకు జిల్లా కలక్టరు కార్యలయము భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నందు కేసు విచారణ కలదు, కావున మీరు స్వయంగా గాని లేక మీ న్యాయవాది ద్వారాగానీ హాజరు కాగలరు లేని యెడల కోర్టు వారి ముందున్న రికార్డు ప్రకారం కేసు తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

గొడపర్తి నాగరాజు, వాది తరుపు అడ్వకేట్,
భద్రాచలం-507111, సెల్ : 9440779415
భద్రాచలం- తేది: 4-4-2024

IN THE COURT OF THE HON'BLE 1ST ADDL. SENIOR CIVIL JUDGE : KAKINADA
I.P. No. 34/2023

Between :
Nandam Penta Rao, S/o. Suryanarayana, Aged 32 years, Occ. Nill, R/o. D.No.26-5-22, Duggiralavari Veedhi, Kakinada....Petitioner
and
Chirla Chandra Reddy & 11 Others ...Respondents

To, Respondents :
1) **Chirla Chandra Reddy**, S/o. Venkata Satyanarayana Reddy Chirla Occ. Nill, Aged 32 Years, R/o. D.No.5-80/1, Pallapu Veedhi, Arthamuru, East Godavari District - 533308.
2) **Reddy Suresh**, S/o. Ramakrishna Reddy, Aged 42 Years, Business, R/o. D.No. 33-2-27, Saidulapeta, Mandapeta - 533308
3) **Medapati Ayyappa Reddy**, S/o. Medapati Venkata Reddy, Aged 37 Years, Business, R/o. D.No. 6-71, Sariti Veedhi, Machavaram - 533261.
4) **Sathi Chinna Reddy**, S/o. Sathi Vishnu Reddy Aged 50 Years, Business, R/o. D.No. 10-1-4, Basivireddypeta, Kuthukuluru - 533264.
5) **Seeram Venkata Ramana Murthy**, S/o. Subbarao Seeram, Aged 45 Years, Business, R/o. 34-15-44, Sapthagiri Road, Mandapeta - 533308.
6) **Mutyala Chandra Mohan**, S/o. Mutyala Satyanarayana, Aged 55 Years, Business, R/o. D.No. 19-4-12, Radham Veedhi, Mandapeta - 533308.
7) **Chundru Papa Rao**, S/o. Chundru Veera Venkata Satyanarayana, Aged 40 Years, Business, R/o. D.No. 5-5-22, Burugunta Cheruvu, Taravani Peta, Mandapeta - 533308.
8) **Medapati Srinivasa Reddy**, S/o. Medapati Rama Reddy, D.No. 7-15/1, Pallapu Street, Machavaram - 533261.
9) **Varre Suresh**, S/o. Pothuraju, Aged 30 Years, R/o. D.No. 34-5-5, Gandhi Nagar, Mandapeta - 533308.
10) **Nallamati Durga Naga Mani**, W/o. Nalamati Prasad, Aged 50 Years, R/o. D.No. 24-4-21/7, Dharmagundam Street, Mandapeta - 533308.
11) **Satti Satish Reddy**, S/o. Satya Venkata Suryanarayana Reddy, Aged 55 Years, Prop. of Devi Finance and Priyanka Fertilizers and General Stores, D.No. 2-80/1, Jonnada - 533233.
12) **Satti Eswar Reddy**, S/o. Satti Veerreddy Aged 55 Years, Business, R/o. D.No. 1-111, Radha Swami Temple Street, Machavaram - 533261.

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టువారి ఎదుట పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషన్‌లో చూపించిన రెస్పాండెంట్లు మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట ది. 16-04-2024 తేదీన ఉదయం గం. 10-30 నిలకు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K. SANKU SINGH, Advocate
D.No. 27-5-2, Buddavarapuvari Street, Masjid Backside, Kakinada. Cell: 9848164808

నల్లమిల్లికి టికెట్‌పై వీడని సస్పెన్స్
కొనసాగుతున్న ఉత్కంఠ

విశాలాంధ్ర - అనపర్తి : టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా అనపర్తి అసెంబ్లీ అభ్యర్థిగా రాష్ట్ర టిడిపి ఉపా ధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేరు మొదటి విడతలోనే పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దీంతో ఉత్సాహంగా ప్రచా రం కొనసాగిస్తున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి సడెన్‌గా బ్రేక్ పడింది. హఠాత్తుగా బిజెపితో పొత్తు కుదరడం అన పర్తి సీటు బిజెపికి కేటాయించడంతో నల్లమిల్లి పోటీకి గండిపడింది.పార్టీ ఏర్పడి నప్పటి నుండి నల్లమిల్లి మూలా రెడ్డి టిడిపిలోనే కొనసాగడం అనంతరం వారసు డిగా రంగప్రవేశం చేసిన మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అదే పార్టీలో కొనసాగడం 2014 లో ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం జరిగింది.అయితే ఇదంతా ఇలా ఉండగా తనకి కేటాయించిన సీటు తిరిగి బిజెపికి కేటాయించడంతో అలకబూనిన రామకృ ష్ణారెడ్డి "న్యాయం కోసం నల్లమిల్లి" అంటూ తన తల్లి సత్యవతి,భార్య మహాలక్ష్మి కుమారుడు మనోజ్, కుమార్తె డాక్టర్ సనాతనతో కలిసి తొమ్మిది రోజులుగా ప్రజల్లోకి వెళ్ళడంతో ఈ నియోజకవర్గ రాజకీయం మరో మలుపు తిరుగు తోంది.ఇదంతా నిశితంగా గమనించిన పార్టీ అధినేత చంద్రబాబు రామకృష్ణారెడ్డి ని పిలిచి మంతనాలు జరిపి సీటు పై హామీ ఇవ్వడం టిడిపి నేతల్లో ఆశలు చిగిరించాయి. ఇదిలా జరుగుతుండగా బిజెపి అభ్యర్థే పోటీలో కొన సాగడం ఖాయమని, ఆపార్టీ నేతలు చెబుతుండటంతో నియోజకవర్గంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సస్పెన్స్‌కు రెండురోజుల్లో తెర పడవచ్చని చర్చించుకోవడం విశేషం.

పేదల ముఖ్యమంత్రి 'జగన్'

విశాలాంధ్ర - రాజానగరం : పేదల ముఖ్యమంత్రి 'జగన్'ను మనం దరం కాపాడుకోవాలనీ రాజమండ్రి పార్ల మెంట్ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండ లంలోని నందరాడ, కలవచర్ల, నరేంద్ర పురం గ్రామాలలో సోమవారం పర్యటించారు.దీనిలో భాగంగా పనికి ఆహార పథ కం పనిచేస్తున్న పలువురితో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన బాగుందా అంటూ మహిళలను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ఆశయం ఉన్న వ్యక్తి అని, ఆయన ఆగర్భ శ్రీమంతుడు అని అన్నారు. రాష్ట్ర ప్రజలు పేదరికంతో ఉండకూడదనే ఆశ యంతో పాలన సాగిస్తు న్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ కి ఓటు వెయ్యాలని కోరారు.ఆయన వెంట జడ్పిటిసి సభ్యులు వాసంశెట్టి పెద్ద వెంకన్న, సమన్వయ కమిటీ సభ్యులు గంగిశెట్టి సోమేశ్వరరావు, నాయకులు కృష్ణ, శ్రీను,రఘువర్మ ,వడ్డీ చిన్న, సర్పంచులు పాల్గొన్నారు.

ఆర్థిక అభివృద్ధికి టైలరింగ్ దోహదం

విశాలాంధ్ర - నల్లజర్ల : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు టైలరింగ్ వృత్తి ఎంతగానో దోహదపడుతుందని లివింగ్ శాక్రిఫైస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ ఎం. దేవ సహాయం తెలిపారు. సోమవారం మండ లములోని సుభద్రపాలెం గ్రామంలో శాలెం ప్రార్థన సహవాసం ఆధ్వర్యం లో లివింగ్ శాక్రిఫైజ్ మినిస్ట్రీస్ ఆర్థిక సహకారంతో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంను డైరెక్టర్ ఎం. దేవ సహాయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్టు మేనేజర్ తోతాట రవి, శాలెం ప్రార్థన సహవాసం సేవకుడు కే. మాణిక్యం. గంద్రకోట లక్ష్మి, శిక్షకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-దేవరపల్లి: మండలం ఎర్నగూడెం గ్రామానికి చెందిన బొగ్గల గంగాధర్ కుటుంబానికి ఎర్నగూడెం పార్ధు ఇండియా స్వచ్ఛంద సంస్థ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం ఒక బియ్యం బస్తా ఆర్థిక సహాయం చేసింది. గంగాధర్ ఇటీవల మృతి చెందారు. కుటుంబాన్ని ఆదుకునే నిమిత్తం గంగాధర్ భార్య సీతకు సోమవారం సాయంత్రం ఈ సహాయాన్ని పార్ధు ఇండియా సంస్థ ప్రతినిధి సోమిశెట్టి వెంకట్రావు ఈ సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ తమ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బేతాళ వీరాస్వామి ఆదేశాల మేరకు ఆ కుటుంబం పిల్లలకు చదువు నిమిత్తం తమ సంస్థ ద్వారా స్కాలర్షిప్ అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ కంపెల్లి బాబురావు గాలింకి హేమ కుమార్ రీడ్ టీచర్స్ బేతాళ నాగమణి గుద్దే నాగమణి కుట్టు మిషన్ శిష్యకురాలు నల్లమిల్లి దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు వృత్తిని కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న పార్టీ ఇండియా ప్రతినిధులు

బాబు గ్యారంటీ... భవిష్యత్ గ్యారంటీ

విశాలాంధ్ర-తాళ్ళపూడి: బాబు గ్యారెంటీ, భవిష్యత్ గ్యారెంటీ అంటూ తాళ్ళపూడి మండలం పెద్దేవం పంచాయతీ శివారు గ్రామం రావురుపాడులో మూడు పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి ముప్పిడి ప్రచారం జోరుగా సాగింది. జనసేన, టీడీపీ, బిజెపి లకు చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాలొన్నారు. ప్రధానంగా జనసేన టీడీపీ వర్గాలు ఉండగా, బిజెపి నామమాత్రంగా ఉన్నప్పటికీ మండలం లోని మూడు పార్టీల నాయకులు పాల్గొనటం తో ఎన్నికల ప్రచారం ఉషారుగా సాగింది. టీడీపీ నాయకులు మాజీ ఎంపిటిసి రేకపల్లి ముత్యాలరావు, సిద్దా దుర్గారావు లు అద్వర్యంలో ఉమ్మడి అభ్యర్థి కి స్వాగతం పలికారు. కొవ్వూరు ద్వి సభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, జనసేన ఇంచార్జి టి.వి.రామారావు, నియోజకవర్గ నాయకులు గాయత్రి వెంకటేస్వరరావు, ఇందుగుల రామకృష్ణ, పుప్పాల సత్యనారాయణ, ఎంపీటీసీ హరిబాబు, ఐతం మణికంఠ, తీగిరిపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు. మండలంలో జరిగిన కాపు సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి హాజరు కాలేదన్న జనసేన నాయకులు సిద్దా రామకృష్ణ ను ముప్పిడి కలిశారు. మొత్తం మీద అలకలు తీరుస్తు రావూరుపాడు గ్రామం లో ప్రచారం మాత్రం జోరుగా సాగింది.

ఓటు హక్కు వజ్రాయుధం

విశాలాంధ్ర - గోపాలపురం : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఓటరుకు వజ్రాయుధం లాంటిదని దానిని సక్రమంగా వినియోగించుకోవాలని ట్రైనీ కలెక్టర్ సువర్ణ పేర్కొ న్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎన్నికల కమిషన్ ఆదేశాలలో భాగంగా "స్వీప్" ఓటర్ ను చైతన్య పరిచేందుకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు విజ్ఞతతో సరైన పరిపాలన అందించగలిగిన సమర్థుల లైన నాయ కులను ఎన్నుకొని తమ విలువైన ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఓటు నేతల తలరాతలను మార్చేదని దానిని దుర్వినియోగ పరచుకోవద్దని సూచించారు. డబ్బు ఇతర ప్రలోభాలకు గురికాకుండా యువత చైతన్యవంతులై ఓటును వినియోగించు కునేందుకు ప్రతి ఒక్కరికి తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ఎస్. కృష్ణ పాల్గొన్నారు.

ఆస్తిపన్నుపై ఐదు శాతం రిబేటు : కమిషనర్

విశాలాంధ్ర - కాకినాడ : 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ఏక మొత్తంగా చెల్లించిన వారికి 5శాతం రాయితీ కల్పిస్తూ పుర పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు చెప్పారు. ఏప్రిల్ 30వ తేదీ లోపు పన్ను చెల్లిం చే వారికి ఈ రాయితీ వర్తిస్తుందన్నారు. పన్ను బకాయిలో ఐదు శాతం తగ్గించి చెల్లించవచ్చునన్నారు. అన్ని సచివాలయాల్లోనూ, నగరపాలక సంస్థ కార్యాలయంలోనూ పన్ను చెల్లించవచ్చునన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సర పన్నును ఒకేసారి చెల్లించిన వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులు చెల్లించాలని కమిషనర్ కోరారు.

ఎన్నికల ప్రచారంలో బండారు బ్రదర్స్

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రం ఆత్రేయపురం గ్రా మంలో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో గ్రామస్తులు హాజరై పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయని, దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధిని తుంగలో తొక్కారని అన్నారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గంటి. హరీష్‌ను, తనను గెలిపించాలని కోరారు. బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి కొత్తపేట నియోజకవర్గంలో తన సోదరుడు సత్యనందరావును గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. జనసేన పార్టీ శ్రేణులంతా కృషి చేసి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్), జనసేన మండల అధ్యక్షుడు రామకృష్ణరాజు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోదారిలో ఇసుక దందా...

- నీటిప్రవాహానికి అడ్డుకట్ట...
- నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు...

విశాలాంధ్ర - పెరవలి : మండలంలోని తీపర్రు గ్రామం సమీపంలో గోదావరి నదికి అడ్డుకట్ట వేసి మరీ ఇసుక తవ్వకాలు యధేచ్ఛగా సాగిస్తు న్నారు.దీనిని బట్టి చూస్తే తెలుస్తుంది ఏ స్థాయిలో బడా బాబులు ఇందులో ఉన్నారో. గోదావరి నదికి అడ్డుకట్ట వేయడం వలన దిగువ ప్రాంతానికి నీటి ప్రవాహం జరగ కుండా నిలిచిపోతుంది.దానివలన నదీ తీరంలోని పశువులకు తాగునీరు పంటపొలాలకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నామని, ఆప్రాం తానికి చెందిన కొందరు వాపోతు న్నారు. భారీ యంత్రాలతో ఇసుకతవ్వ కాలు సాగిస్తున్నా అధికారులు ఎందుకు పట్టించుకోకుండా ఉన్నారో తెలియ దంలేదని, ఇప్పటికైనా అధికారులు ఈ విషయాంపై దృష్టి సారించి నదికి అడ్డుకట్ట తొలగించి నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక తవ్వ కాలు సాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కూటమి ఏర్పాటుతో చిలక పలుకులు

విశాలాంధ్ర - కొవ్వూరు : రాజకీయాల్లో శాశ్వత మిత్రు లు.. శాశ్వత శత్రువులు ఉండరనేది నానుడి ఇప్పుడు ఉన్న రాజకీయాలలో అదే పరిస్థితి నెలకొంది. నిన్న మొన్నటి వరకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షు రాలు పురం దేశ్వరి ఉప్పు నిప్పులా ఉండేవారు. ఇప్పుడు బీజేపీ, టీడీపీ జత కట్టడంతో ఈ రెండు పార్టీల నేతల వెంట ప్రత్యర్థుల మాటలు వినిపి స్తున్నాయి చంద్రబాబు నాయుడు కొవ్వూరు బహిరంగ సభలో బిజెపి రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి పురందేశ్వరిని గెలిపించాలని పిలుపు నిచ్చారు.సోమవారం కొవ్వూరు సమావేశానికి హాజరైన పురందేశ్వరి చంద్ర బాబు నాయుడు యుక్తిపరుడంటూ మాట్లాడారు. దీనిని బట్టి కార్య కర్తలు ఏ పార్టీలు చెందిన వారైనా అధినేతల మాత్రం అవసరమైతే మేము కలుస్తాం మీరు చూస్తూ ఉండండి అని చెబుతున్నట్లు ఉంది ఒకే ఇంట్లో తండ్రి కొడుకులు, బావ బామ్మర్దులు వేరువేరు పార్టీలో ఉంటూ వ్యవహరిస్తున్న తీరును ఏమి అర్థం చేసుకోవాలో వారే ఆలోచించుకోవాలి.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

వాహన తనిఖీలు ముమ్మరం

విశాలాంధ్ర - సీతానగరం: మండలం వ్యాప్తంగా ముమ్మరంగా సాగుతున్న వాహన తనిఖీలు. సీతానగరం మండలంలో సార్వత్రిక ఎన్నికలు కోడ్ అమలులో భాగంగా ఐదు ప్రత్యేక బృందాలతో వాహనాలు, పార్టీల ప్రచారాలు, సభలు, సమావేశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ బృందాలలో ఒకటి వీఎస్టీ, 3 ఎఫ్ఎస్టీ, 1 ఎమ్‌సిసి ఉన్నాయి. సోమవారం ఎన్నికల తనిఖీలో భాగంగా సింగవరం ఎటీగట్టు పై వాహనాలు తనిఖీ చేశారు. ఓటర్లు ఏ విధమైన ప్రలోబాలకు లోను కాకుండా ఎన్నికల సంఘం మునుపెన్నడూ లేని విధంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నిఘాను ఏర్పాటు చేసింది. ఈ తనిఖీల్లో శ్రీనివాస్, సుమంత్, సుబ్బారావు, ముత్యాలు, మధు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వలంటరీ రాజీనామా

విశాలాంధ్ర - కరప : కరపమండలం వేలంగి గ్రామ సచివాలయం-1 పరిధిలో వలంటీర్‌గా సేవలందిస్తున్న శెట్టిబలిజకు చెందిన మూషిణి రామసురేష్ తన వలంటరీ పోస్టుకు స్వచ్ఛందగా రాజీనామా చేశారు. తన రాజీ నామా లేఖను పంచాయతీ కార్యదర్శి పబ్బినీడి శ్రీనివాస్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రామసురేష్ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమాన్ని అందించిన జగన్మోహన్ రెడ్డి, మా నాయకులు కురసాల కన్నబాబు గెలిపించుకోవాలనే ఉద్దేశ్యంతోనే రాజీనామా చేసినట్లు తెలిపారు.

నేషనల్ ఛాంపియన్ షిప్ విజేత వినీసాకి అభినందన

విశాలాంధ్ర - అమలాపురం : ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో మార్చి 30 నుంచి ఈనెల 2వ తేదీ వరకు జరిగిన జూ-జిట్స్ నేషనల్ ఛాంపియన్షిప్-2024 పోటీల్లో అమలాపురంలోని సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదువుతున్న చెల్లుబోయిన వినీషా సుసత్య మైనస్ 57 కేజీల విభాగంలో (అండర్ 16) తృతీయ స్థానంలో కాంస్య పథకాలు సాధించినది. దీనిలోని భాగంగా చెల్లుబోయిన వినీసా సుసత్యను సహస్ర డైరెక్టర్ ఆర్ వేణుగోపాల్ రావు, ప్రిన్సిపల్ గౌసియా బేగం అభినందించారు.

కూటమి తెచ్చిన కుంపటి

- బీజేపీ తీరుపై మండిపడ్డ తెలుగుతమ్ముళ్లు,జన సైనికులు
- సభ నుండి వాకౌట్ చేసిన వైనం

విశాలాంధ్ర - రాజా నగరం : వైసీపీ సర్కార్ని గద్దిదించేందుకు తామంతా ఏకమయ్యామంటూ టీడీపీ, జనసేన, బిజెపి అగ్ర నాయకులు ఓ పక్క బల్లగుద్ది చెబుతుంటే మరోపక్క ఆయా పార్టీ నాయకులు చేస్తున్న చేష్టలతో కుటమికే కుంపటి నెలకొనే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కూటమి రాజ మండ్రి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి దగ్గుపాటి పురంధేశ్వరి నేతృత్వంలో రాజానగరం నియోజకవర్గం లోనీ కోరుకొండ మండలంలో మూడు పార్టీ నేతలతో ఆత్మీయ సమావేశాన్ని సోమవారం భారీగా ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా టీడీపీ, జనసేన పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయా పార్టీ నేతలకు బీజేపీ పెద్దలు నుండి గత మూడు, నాలుగు రోజులుగా ఫోన్లు రావడంతో సోమవారం రాజానగరం నియోజకవర్గ స్థాయి నుండి అధిక సంఖ్యలో టీడీపీ, జనసేన పార్టీ నేతలు ఉల్లాసంగా ఉత్సాహంగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సభ వేదిక వెనుక ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలో రాజానగరం టిడిపి ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఫోటోలు కూటమి ఫ్లెక్సీలుపై ఎక్కడ లేకపోవడంతో బీజేపీ ఇన్ చార్జి లను టీడీపీ నేతలు వివరణ కోరారు.దీంతో తమకుపై నుండి అలానే వచ్చాయంటూ సమాధానం తెలపడంతో తెలుగు తమ్ముల్లు ఆగ్రహించారు.కూటమి ఎంపీ అభ్యర్థి దగ్గుపాటి పురంధేశ్వరి, బీజేపీ నాయకులు వారిని వారించిన ఫలితం లేకపోయింది. జై బొడ్డు జై జై బొడ్డు అంటు సభ ప్రాంగణం నుండి బయటకి వచ్చి అక్కడ నుండి వాకౌట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు గంగ్గిశెట్టి చంటిబాబు,తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు, టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు వంక మల్లిఖార్జున స్వామి,కాంద్రు శ్రీనివాసరావు,చిట్టూరి రంగారావు,చుంద్రు ప్రసాద్,గుడిపాటి శ్రీనివాస్, తనకాల నాగేశ్వరరావు,మింగి లక్ష్మి నారాయణ,అడపా శ్రీనివాస్,అడపా వీరబాబు,మాజీ ఎంపీపీలు,మాజీ జెడ్పీటీసీలు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి చేరికలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం కేంద్రమైన ప్రత్తిపాడు హరిజన పేటలో దాసరి సత్తిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి బిజెపి లోకి 150 మంది బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, మరియు ప్రత్తిపాడు నియోజవర్గ బిజెపి నాయకులు ఉమ్మిడి వెంకట్రావు సమక్షంలో జాయిన్ అవినారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ చేస్తునటువంటి అభివృధి సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై మరియు ఎన్డీఏ మిక్షపత్రాన్నితో కలిసి పని చేయడు చేత ఆంధ్ర రాష్ట్రాం అభివృద్ధి పధంలో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సింగిలిదేవి సత్తిరాజు, బిజెపి జిల్లా సైనిక కో కన్వీనర్ కర్రి ధర్మరాజు, కూరాకుల రాజా, గొల్లపూడి గణేష్, దొంతంశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో విశ్వరూప్‌కి ఘన సన్మానం

విశాలాంధ్ర - అమలాపురం : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామంలో వైకాపా అసెంబ్లీ అభ్యర్థి మంత్రి పినిపే విశ్వరూప్ చేపట్టిన ఎన్నికల హోరెత్తింది. ప్రచారంలో పాల్గొన్న పి గన్నవరం నియోజకవర్గం పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, దంగేటి రాంబాబు ఆయనను గజ మాలతో ఘనంగా సత్కరించారు. విశ్వరూప్ అత్యధిక మెజారిటీతో గెలు పొందాలని వారు నినాదాలు చేశారు. కార్యక్రమంలో వంటెద్దు వెంకన్నాయుడు, తోట శ్రీను, జడ్పిటిసి పందిరి శ్రీహరి, గెద్దం సంపదరావు, సంసాని బులినాని, మట్టపర్తి నాగేంద్ర, ఉంద్రు వెంకటేష్, సరేళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర - కాకినాడ : ఉగాది పండుగను పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ ఆధ్వర్యంలో రోటేరియన్ ఎస్‌కె ఆహ్మద్ ఆర్థిక సహకారంతో ఆశ్రమ శ్రావణ వయో వృద్ధుల సేవాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట బాపన్నదొర కాలనీలో గల ఆశ్రమ శ్రావణ వయోవృద్ధుల ఆశ్రమంలోని వయో వృద్ధులకు డ్రై ఫ్రూట్స్, దుప్పట్లను రోటరీ క్లబ్ అధ్యక్షులు గోపు కాశీ విశ్వనాథ్, సెక్రటరీ అరిగెల వేంకటేశ్వరరావు బాబీ, ఎలెక్ట్ ప్రెసిడెంట్ పోలిశెట్టి ఈశ్వరరావు, దాత రోటెరియన్ ఎస్‌కె ఆహ్మద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ అధ్యక్షులు గోపు కాశీవిశ్వనాథ్, దాత రోటెరియన్ ఎస్‌కె ఆహ్మద్‌లు మీడియాతో మాట్లాడారు.

వైసీపీ ప్రభుత్వంలో పేదలకు దక్కని న్యాయం

విశాలాంధ్ర - కైకలూరు : మండలంలోని ఆటపాక పంచాయతీలో ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ సమస్యల్ని తెలియజేస్తూ అధికార ప్రభుత్వంలో చాలా ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నామని తెలిపారు. మిమ్మల్ని గెలిపిస్తే మాకు మంచి జరుగుతుందని మీలాంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మేము తీసుకుంటామని ప్రతి ఒక్కరం ఒక సైనికుడులా పనిచేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.రఫాయేలు, బి సుబ్బారావు,ఆర్ సునీల్,జి. దావీదు, సిహెచ్ బేబి,ఎం నాగమణి, పి ఆనంద్,యు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నమ్మిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటా

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం: తనను నమ్మి కూటమితో నడిచిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక కిరాణా వర్తక సంఘం ఆవరణలో సోమవారం బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన టిడిపి,బిజెపి, జనసేన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ అధికార మదంతో స్థానిక వైసీపీ అభ్యర్థి పార్టీ మారే వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఎవరు ఆ బెదిరింపులకు జంక వద్దని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో తాడేపల్లిగూడెంలో గెలిచేది జనసేన పార్టీ అని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కూటమి మాత్రమేనని ఇది ప్రజలు ఎప్పుడో నిర్ణయించేసారని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి కూడా రాష్ట్రంలో పెద్దన్న పాత్ర వహించి ఐదేళ్ల అరాచక పాలనలో మగ్గిపోయిన రాష్ట్రానికి అండగా నిలవాలని ఆయన కోరారు. స్థానిక మంత్రి అవినీతి అనకొండగా మారి ప్రజలను అడుగడుగునా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. పార్టీ అధికారం మారక ముందే ఎన్నికల కోడ్ వచ్చిందని ప్రజలంతా ఈ అవినీతి పాలన నుంచి ఊపిరి పీల్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, టిడిపి, జనసేన మూడు పార్టీల ముఖ్య నాయకులు హాజరై పార్టీల బలాబలాలను సమీక్షించి ప్రచారంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలో వారి అభిప్రాయాలను పంచుకున్నారు.

ఘనంగా డిగ్రీ కళాశాలలో ఉగాది సంబరాలు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసి ఆధ్వర్యంలో సోమవారం ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.మధురాజు ఉగాది పండుగ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్ చైతన్య ఫిజికల్ డైరెక్టర్ స్వాతి, తదితరులు తయారుచేసిన ఉగాది పచ్చడిని స్టాఫ్ విద్యార్థులులకు రుచి చూపించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ వి ఎన్ బి. శ్రీనివాస్, కె. గణేష్, డాక్టర్ కె. స్వరూప రాణి, డాక్టర్ టి.అక్కిరాజు డాక్టర్ సిహెచ్ శారద డాక్టర్ వెంకట్రావు డాక్టర్ జి వి. రమణ డాక్టర్ ఎస్ కె పర్వీన్ షేక్ అన్సారి భాస్కర రావు విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

రేపు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర -పాలకోడేరు : పాలకోడేరు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈనెల 10న మధ్యాహ్నం రెండు గంటల నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయపు సమావేశ మందిరము నందు మండల పరిషత్ అధ్యక్షులు భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటి రాజు) అధ్యక్షతన జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి టి. అనుహ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశంలో మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమకార్యక్రమాలపై సమీక్ష ఉంటుందని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలపై భవిష్యత్తు కార్య ప్రణాళిక గురించి చర్చించడం జరుగుతుందనితెలియజేసారు.ఈ సమావేశానికి మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులంతా వారి వద్ద ఉన్న పూర్తి సమాచారంతో తప్పనిసరిగా హాజరవలసి ఉంటుందని ఆమె తెలియజేశారు.

మతతత్వ శక్తులను ఓడించాలి

విశాలాంధ్ర-కాళ్ల : దేశంలో మతతత్వ శక్తులను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని, ఇండియా కూటమితోనే దేశాభివృద్ధి అని ఉండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు అన్నారు. సోమ వారం కాళ్లకూరులో కాళ్ళ మండల విస్తృత సమావేశం కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు కొల్లి సత్య శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థివేగేశ్న వెంకటగోపాలకృష్ణంరాజు మాట్లాడుతూ బిజెపి మతతత్వ రాజకీయాలు రాజ్యాంగ ఉనికిని దెబ్బతీసేవిగా ఉన్నాయన్నారు. విభజన సమయంలో రాష్ట్రానికి ప్రత్యేక హెూదాతో పాటు చట్టబద్ధమైన అనేక హామీలను నాటి ప్రభుత్వం కల్పించిందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం ఏ ఒక్కటీ అమలు చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న టిడిపి, వైసిపి ప్రభుత్వాలు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టారని విమర్శించారు. పిసిసి అధికార ప్రతినిధి సోడదాసి గంగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తొమ్మిది గ్యారెంటీలను ఇచ్చిందని, వాటిలో ప్రధానమైనది ప్రత్యేక హెూదా అన్నారు. ఈ సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోము నాగబాబు, దొడ్డనపూడి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారావు, బొరాడ గౌరీ నాయుడు, వెంకన్న వాసు, విజయ్, కుమార్,శ్రీను,వెంకటేశులు ,బొర్రా పార్థు తదితరులు పాల్గొన్నారు.

రియల్ టైమ్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్: విద్యార్థులు కొత్త కొత్త యాప్ లు, రియల్ టైమ్ సాఫ్ట్ వేర్ అభివృద్ధికి కృషి చేయాలని భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి వో. హైదరాబాద్) శాస్త్రవేత్త డాక్టర్ జి.అనిల్ కుమార్ సూచించారు. ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో సంస్థలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సహకారంతో మాట్లాబ్ సిములింక్ అనే అంశంపై విద్యార్థులకు సోమవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథి అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశ రక్షణ అవసరాల కోసం అత్యాధునిక స్వదేశీ పరిజ్ఞానంతోకూడిన క్షిపణులు, ఆయుధాలు, యుద్ధ వాహనాల రూపకల్పనకు భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. విద్యార్థులు నాణ్యమైన, ఉన్నతమైన ఆలోచనలు చేస్తూ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే విభిన్న పరిశోధనలపై దృష్టిసారించాలని వివరించారు. అనంతరం మాట్లాబ్ సిములింక్ బేసిక్స్, మాట్లాబ్ లో సిములింక్ పనిచేసే విధానం, మాట్లాబ్ లో సిములింక్ మోడల్ ను ఎలా నిర్మించాలి, వాటి ఉపయోగాలు, ప్రాధాన్యత వంటి విషయాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జీబి వీరేష్ కుమార్ కన్వీనర్ గా వ్యవహరించారు. రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డీన్ డాక్టర్ జిఆర్కేశాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మరింత సంక్షేమం అందిస్తాం

విశాలాంధ్ర-పెదవేగి: తెలుగు ప్రజల్లో ఎంతో విశిష్టత కలిగిన ఉగాది పండుగ ఈసారి ప్రజలకు మరో సరికొత్త ఉగాదిని అందించనుందని, ఎన్‌డిఎ కూటమి దెందులూరు నియోజకవర్గ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి అధోగతి పాలయ్యిందని, దెందులూరు నియోజకవర్గంలో గత 5ఏళ్ల కాలంలో అభివృద్ధి అనే పదాన్ని పూర్తిగా విస్మరించిన వైసిపి నాయకులు తమ అవినీతి అక్రమ కార్యకలాపాలతో నియోజక వర్గాన్ని సర్వ నాశనం చేశారని , చుట్టూ పక్కల జిల్లాల్లో సైతం పేకాట కోడి పందేలకు దెందులూరుని కేంద్రంగా చేసి , ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ గత 5ఏళ్లుగా అరాచక పాలన కొనసాగించారని చింతమనేని ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అటువంటి ప్రజా వ్యతిరేక పాలన సాగించిన వైసీపీ నాయకులకు మరో నెల రోజుల్లో తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. బాబు సూపర్6 పథకాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సంక్షేమాన్ని అందిస్తామని, ఏప్రిల్ నెల నుంచి పెంచిన ఫించన్ల మొత్తాన్ని కూడా జూలై నెల ఫించన్ తో అందించటం జరుగుతుందని చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

మార్చిలో 53 వేల యూనిట్ల ఆల్-టైమ్ అత్యధిక రిజిస్ట్రేషన్లను నమోదు చేసిన ఓలా ఎలక్ట్రిక్

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : మార్చి నెలలో 53,000 రిజిస్ట్రేషన్‌లను (వాహన్ పోర్టల్ ప్రకారం) నమోదు చేసినట్లు ఓలా ఎలక్ట్రిక్ ప్రకటించినట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. దీంతో, ఓలా ఎలక్ట్రిక్ వరుసగా ఐదవ నెలలో కూడా అత్యధిక నెలవారీ రిజిస్ట్రేషన్‌లను నమోదు చేసుకోవడంతో పాటు మార్కెట్ వాటాలో తమ ప్రథమ స్థానాన్ని కొనసాగించడం కొనసాగించిందన్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో 1,52,741 యూనిట్ల నుండి 2024 ఆర్థిక సంవత్సరంలో 328,785 యూనిట్లతో కంపెనీ 115 శాతం వృద్ధిని సాధించిందన్నారు. ఓలా ఎలక్ట్రిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అన్షుల్ ఖండేల్వాల్ మాట్లాడుతూ మార్చిలో మా రిజిస్ట్రేషన్‌లు 53,000 సంఖ్యను దాటడం తో 2024 ఆర్థిక సంవత్సరానికి మాకు ఇంతకు మించిన మంచి ముగింపు ఉండేదికాదన్నారు. %ఖీ%24 మాకు మరియు ఈవీ పరిశ్రమకు చాలా ముఖ్యమైందన్నారు. . ఈ ఆర్థిక సంవత్సరం పొడవునా మేము అమ్మకాలు మరియు మార్కెట్ వాటా రెండింటిలో సుస్థిరమైన వృద్ధిని నమోదు చేస్తూ మార్కెట్ లీడర్‌గా కొనసాగామనీ స్పష్టం చేశారు. ఈ వృద్ధిని ఇలాగే కొనసాగిస్తూ భారతదేశ విద్యుదీకరణ ప్రయాణానికి మరింత దోహదపడడాన్ని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం," అని అన్నారు.ఓలా ఎలక్ట్రిక్ ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా మొత్తం తమ వాహన శ్రేణి పై 8-సంవత్సరాలు / 80,000 కి.మీ. వరకు ఎక్స్టెండెడ్ బాటరీ వారంటీని కూడా ప్రారంభించిందనన్నారు. ఈవీ స్వీకరణకు ఉన్న అడ్డంకులలో ఒకదానిని ఎలక్ట్రిక్ వాహనాల జీవితకాలం పొడిగించడం ద్వారా ఓలా పరిష్కరిస్తోందన్నారు. కంపెనీ తన సేవా నెట్‌వర్క్ ను దేశవ్యాప్తంగా విస్తరించే ప్రయత్నంలో భాగంగా మార్చి 19న ప్రయాగ్‌రాజ్‌లో తన 450వ సేవా కేంద్రాన్ని కూడా ప్రారంభించిందని వివరించారు.

సీఎంఏ కోర్సులతో ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర-తణుకు: సిఎంఎ వంటి కోర్సుల ద్వారా అవకాశాలు ఉన్నాయని చార్టెడ్ అకౌంటెంట్, పార్ట్నర్ బ్రహ్మయ్య అండ్ కో చెరుకూరి శ్రీనివాస రావు పేర్కొన్నారు. స్థానిక ఎస్ కే ఎస్ డి మహిళా కళాశాలలో సోమవారం ఆదాయపు పన్నుపై - అవగాహన సదస్సును నిర్వహించారు. కళాశాల వాణిజ్య శాస్త్రం విభాగం వారు నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా చార్టెడ్ అకౌంటెంట్ చెరుకూరి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. విద్యార్థినిలకు ఆదాయపు పన్ను పూర్వ చరిత్రను, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు , పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు , సొసైటీలు,వివరంగా విద్యార్థినులకు తెలియజేశారు. ఏ ఏ రాష్ట్రం ఎంత శాతం ఆదాయపు పన్ను కేంద్రానికి కడుతుందో తిరిగి రాష్ట్రానికి ఎంత శాతం ఇస్తుందో ఉదాహరణతో విద్యార్థినులకు శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. కళాశాల సెక్రటరీ కస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి మాట్లాడుతూ ఇటువంటి మంచి అవకాశాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ మాట్లాడుతూ ధనికులు ధనికులుగానే, పేదవారు పేదవారుగానే ఉండుటకు కారణం అర్హత ఉన్న వారు కూడా టాక్స్ కట్టకపోవడమేనన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ యు ఎల్ సుందరి భాయ్, పాణిజ్యశాస్త్ర అధ్యాపకులు ఎస్వీ ప్రసాద్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం నియోజకవర్గం అభి వృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తా మని, పట్టణాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతామని అసెంబ్లీ జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజ నేయులు, నర్సాపురం పార్లమెంటు బిజెపి ఎంపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. సోమవారం డిఎన్నార్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే,ఎంపి అభ్యర్థుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పులపర్తి, భూపతిరాజు మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధిలో కొత్తపుంతలు తొక్కిస్తామన్నారు. నియోజకవర్గం పరిధిలో అపరిష్కృత సమస్యలను పరిష్కరిస్తామని టౌన్ ఆఫ్ ఎక్కులెన్సి నిధులు తీసుకొస్తామన్నారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కటికల పల్లారావు, సీ ఫుడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, భీమాల శ్రీరామ మూర్తి, జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, జనసేన స్టేట్ లీగల్ సెల్ కార్యదర్శి ఉండపల్లి రమేష్ నాయుడు, ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ వెంకటేశ్వరరావు, వాకర్స్ సభ్యులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైస్తవులపై వేధింపులకు నిరసనగా ధర్నా

విశాలాంధ్ర -భీమవరం: ఇటీవల భీమవరం పరిసర ప్రాంతాల్లో క్రైస్తవులను పని గట్టుకుని కొంతమంది మతోన్మాదులు వేధింపులకు గురి చేస్తున్నారని, అటువంటి వ్యక్తు లపై తగు చర్యలు తీసుకోవాలని బహుజన జెఏసి, దళిత ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో భీమవరం టౌన్ హాల్ రోడ్డులో నిరసన ధర్నా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన జెఏసి రాష్ట్ర అధ్యక్షులు కోనా జోసెప్, దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్ కుమార్, దిగుపాటి రాజ్ గోపాల్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో కవ్వింపు చర్యలు చేస్తున్నారని, కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని, ఇటువంటి వారిని గుర్తించి అరెస్టు చేయాలని, దళిత క్రైస్తవులపై వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.బలరాం, కే.క్రాంతి బాబు, బిరుదుగడ్డి రమేష్, ఈది రవి, బత్తుల విజయ్ కుమార్, జి అలిసా, విప్పర్తి సత్య వేణి తదితరులు పాల్గొన్నారు.

ఆకాశాన్నంటిన ఉగాది పచ్చడి సరుకుల ధరలు

విశాలాంధ్ర-నరసాపురం : ఉగాది పచ్చడికి సరుకులు ధరలు ఒక్కసారిగా పెరిగాయి.ఉగాది పచ్చడిలో ఆరు రుచుల్లో కీలకమైన చెరుకు ముక్కలు రూ. 20, మామిడి కాయ రూ. 25, అరటి పళ్ళు హస్తం రూ. 100, వేప పువ్వుకు రూ. 20 డిమాండ్ ఏర్పడింది. పట్టణంలోని ప్రధాన రహదారి లో పలు వ్యాపారాలు జోరుగా సాగాయి. ప్రభుత్వ విధానాల ఫలితంగా మధ్యతరగతి బడుగు జీవులకు ఉగాది పండుగ నిర్వహణ భారంగా మారింది. అసలే అధిక ధరలతో నిత్యావసర వస్తువులు కొనలేక సతమతమవుతుంటే, దీని అదునుగా చూసుకుని వ్యాపారస్తులు ఉగాది పచ్చడి సరుకులు ధరలు పెంచడంతో పండుగ అభిమానులు అనేక అవస్థలు పడుతున్నారు.

16 నుండి ఉపాధిహామీ సామాజిక తనిఖీ

విశాలాంధ్ర - ముదినేపల్లి : ఈనెల 16 నుండి 10 రోజులపాటు ఉపాధిహామీ పథకంపై సామాజిక తనిఖీలు నిర్వహించనున్నట్లు ఉపాధి పథకం ఏపీఓ బి. నాగరాజు తెలిపారు. ఉపాధిహామీ పథకం కింద నిర్వహించిన పనుల వివరాలు , పనిదినాలు , చెల్లించిన సొమ్ము , వాటి నాణ్యత ప్రమాణాలు, మస్టర్ తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు రూపొందించనున్నట్లు తెలిపారు.

నూజివీడులో వలంటీర్ల రాజీనామాలు

విశాలాంధ్ర- నూజివీడు : నూజివీడు మండలంలో వాలంటీర్లు తమ బాధ్యతలకు రాజీనామాలకు తెర తీశారు. సోమవారం మండలంలోని జంగం గూడెం గ్రామానికి చెందిన 16 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను నూజివీడు ఎంపీడీవో కిరణ్ కుమార్‌కు అందజేశారు. గ్రామంలోని తెలుగుదేశం, జనసేన నాయకులు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన దగ్గర నుంచి తమ వ్యక్తిగత పనులను కూడా చేసుకోనివ్వడంలేదని ఈ కారణంతో రాజీనామా చేస్తున్నామని పేర్కొన్నారు. రాజీనామాలు అనంతరం నూజివీడు ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి మేక వెంకట ప్రతాప్ అప్పారావును కలిసి వాలంటీర్లు ఆయనకు తమ మద్దతు ప్రకటించారు.రేపటి నుంచి స్వేచ్ఛగా జగన్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వలంటీర్లు పేర్కొన్నారు.

ఎన్నికల బరిలో బండారు మాధవ నాయుడు?

విశాలాంధ్ర-నరసాపురం: ఇటీవల కాలంలో పొత్తూరి రామరాజుకు ఇన్‌చార్జి ఇచ్చిన తర్వాత తెదేపాలో రెండు వర్గా లుగా చీలిపోయాయి. టిడిపి కంచుకోటగా ఉన్న నరసాపురం నియోజకవర్గంలో తెదేపాకి బీటలు వచ్చాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నరసాపురం నియోజకవర్గంలో 8సార్లు అసెంబ్లీ స్థానాన్ని నెగ్గిన తెదేపా ఈ మధ్యకాలంలో ఆ పార్టీ నామమాత్రంగా కనిపిస్తున్నది. పార్టీ ఒకటైనప్పటికీ మూడు వర్గాలుగా ఉన్నది. మాజీ శాసనసభ మండలి చైర్మన్ ఇలాకాలో కూడా ఇలా జరగడం సిగ్గుచేటుగా ఉందని అధికార పార్టీ నాయకులు విమర్శలు చేసుకుంటున్నారు.ఈనెల 5న ప్రజా గళం బహిరంగ సభకు ఊహించిన స్థాయిలో జనం రాకపోవడంతో చంద్రబాబు ఈ విషయంలో సీరియస్ అయినట్టు సమాచారం. సమ న్వయ లోపంతో జన సమీకరణ జరగలేదని పార్టీ అభ్యర్థి మా పార్టీ నాయకుడు కాదని ఒకరు, వచ్చిన నాయకుడు మా పార్టీ నాయకుడు కాదని మరొకరు అనుకోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. బండారు మాధవ నాయుడు కలుపుకుని ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు బండారు మాధవ నాయుడు అవసరమని టిడిపి అధిష్టానం చెపుతున్నప్పటికీ కూడా స్థానిక నాయకుడు ఒకరు బండారు మాధవ నాయుడు రాకను అడ్డుకొంటున్నారని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. బండారు మాధవ నాయుడు వస్తే తమ మనుగడ కనుమరుగు అవుతుందని ఆ నాయకుడు తన అనుచరులు వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. గతంలో బండారు మాధవ నాయుడు హయాంలో తెదేపా మంచి జోష్ తో పార్టీ కార్యక్రమాలు నిర్వహించేవారు. లోకేష్ తో మంచి సాన్నిహిత్య సంబంధాలు ఉన్నాయని, మాజీ కేంద్రమంత్రి సినీ నటుడు కృష్ణంరాజు,రెబల్ స్టార్ ప్రభాస్ కి మధ్య బండారు కు మంచి సన్నిహిత్య సంబంధాలు ఉండేవని, బండారు కు గతంలో టిడిపి అభిమనులతో పాటు ప్రభాస్ అభిమానులు కూడా మాధవ నాయుడు గెలుపులో కీలక పాత్ర వహించారని బండారు అభిమానులు చెబుతున్నారు. బండారు రాకను మిత్ర పక్షంలో కలుపుకో కుంటే అధికార పార్టీకి మేలు చేకూరుతుందని అధికార పార్టీ నాయ కులు బహిరంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులలో నరసాపురంలో కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులు ప్రధాన పార్టీలో లేకపోవడంతో స్వతంత్ర అభ్యర్థులు గా పలువురు దిగెందుకు సిద్ధ పడ్డారు. మాజీ ఎమ్మెల్యే మాధవ నాయుడు బరి లో దిగుతారనే వార్త రావడంతో వాళ్లు అందరు పునరాలోచన చేసుకొని కొద్ది రోజులలో తమ సామాజిక వర్గం నికి చెందిన ముఖ్య నాయకులతో సమావేశం పెట్టుకొని మాధవ నాయుడు గెలుపు కోసం కృషి చేయాలని భావిస్తున్నట్లు విశ్వశనీయ సమాచారం.ఇదే జరిగితే కూటమి అభ్యర్థి బొమ్మిడి నాయకర్ చిక్కుల్లో పడ్డట్టే. నరసాపురం నియోజకవర్గంలో టిడిపిలో రెండు వర్గాలను ఏకతాటిపై తెచ్చి బొమ్మిడి నాయకర్ గెలుపుకు కృషి చేయాలని నాయకర్ అభిమానులు కోరుకుంటున్నారు.బండారం మాధవ నాయుడు పోటీలో వుంటారో లేదో అనే సందిగ్ధత ఒక నాలుగు ఐదు రోజులలో తేలనుంది.

సామాజిక పెన్షన్లు 98శాతం పంపిణీ

విశాలాంధ్ర- పాలకోడేరు : మండలంలో సామాజిక పెన్షన్లు 98శాతం పంపిణీ చేసినట్లు ఈ ఓ పి ఆర్ అండ్ ఆర్ డి ఆంజనేయులు తెలియజేశారు. మండలంలో మొత్తం 18 గ్రామ సచివాలయాల్లో 9389 మందికి పెన్షన్లు ఇవ్వాల్సి ఉండగా 9228 మందికి గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఎన్నికల సంఘం ఆదేశానుసారం పెన్షన్ల పంపిణీలో గ్రామ వాలంటీర్లను వినియోగించకుండా ఆయా గ్రామ సచివాలయాల వద్ద సిబ్బందిచే పంపిణీ చేస్తున్నట్లు,ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల పెన్షనర్లకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించి ఈనెల 3వ తేదీ నుండి పెన్షన్లు పంపిణీ చేసినట్టు ఆయన తెలియజేశారు.

ఉమ్మడి అభ్యర్థుల తరుపున ప్రచారం

విశాలాంధ్ర-మండవల్లి: ఎన్‌డిఎ కూటమి అభ్యర్థు లను గెలిపించాలని కోరుతూ మండలంలో పుట్ల చెరువు గ్రామంలో తేదేపా మండల అధ్యక్షులు నారగాని నాగే శ్వర రావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కైకలూరు నియోజకవర్గ బిజెపి, తెలుగుదేశం,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా కామినేని శ్రీనివాస్ కమలం గుర్తుపై , ఏలూరు ఎంపీ అభ్యర్థిగా పుట్టా మహేష్ కుమార్ యాదవ్ సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్న సందర్భంగా కామినేని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కామినేని సుజాత, కామినేని తులసి, కామినేని దీప ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అయ్యవారి రుద్రవరం ఇంటింటి ప్రచారంలో సజ్జ బాబి ఆధ్వర్యంలో కుంచె నాగబాబు, కుంచే చిన్నబాబు, బోయిన వేణు టిడిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు పరిచే సూపర్ 6పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీరాష్ట్ర ఎస్ సి సెల్ కార్యదర్శి పాములు జోసెఫ్ తంబి, కైకలూరు నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మారగాని మురళి, గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గన్నే నాగేశ్వరరావు,మండలం బీసీ అధ్యక్షులు బుడుమూరి జోగేశ్వరావు,గండెం శ్రీనివాసరావు, కానుకొల్లుటీడీపీ గ్రామకమిటి ప్రధాన కార్యదర్శి కోసూరి మాణిక్యం,పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

త్రాగునీరు సరఫరా కోసం ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో ప్రస్తుత వేసవిలో త్రాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని అక్రమ నీటి వినియోగాన్ని నిరోధించేందుకు జిల్లా,డివిజన్, మండల, గ్రామ స్థాయి బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి వివరించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, ఉపాధి హామీ ద్వారా వేతన ఉత్పత్తి, వేసవిలో విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై సోమవారంజిల్లా కలెక్టర్లతో రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఏలూరు నుంచి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణ,జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ సాల్మన్ రాజు, డ్వామా పిడి ఎ.రాము, డిపిఓ తూతిక శ్రీనివాస విశ్వనాధ్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ కృష్ణా, గోదావరి కాల్వలకు సంబంధించి విడుదల అవుతున్న నీటి సరఫరాను ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా అన్ని సమ్మర్ స్టోరేజ్, మంచినీటి చెరువులను నింపేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఈనెల 17వ తేదీ లోపు వీటిని పూర్తిస్థాయిలో నింపేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. శివారు ప్రాంతాలకు కూడా తాగునీరు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర -భీమవరం: ఎన్నికల విధులను నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది అంతా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సిబ్బంది వెంటనే ఫారమ్-12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే సెక్టార్ అధికారులు, రవాణా సిబ్బంది, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు తదితర సిబ్బందికి కూడా పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్, రైల్వే, పోలీస్ తదితర 33 అత్యవసర సేవల విభాగాల సిబ్బందికి కూడా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్లు, ఓటింగ్ ప్రక్రియకు చేయాల్సిన ఏర్పాట్లు, హెూమ్ ఓటింగ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్లు పై సంబంధిత అధికారులు కార్యాచరణ రూపొందించు కోవాలన్నారు. బ్యాలెట్ పత్రాలను బయటకు ఇవ్వడం జరుగదని స్పష్టం చేశారు. అక్కడికక్కడే జారీ చేసి, ఓటింగ్ పూర్తి చేయించడం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములను కూడా సిద్ధం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఎన్డీఏ గెలుపునకు ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - కలిదిండి: రాబోవు సార్వ తిక ఎన్నికలలో ఎన్డీఏ అభ్యర్థి గెలుపునకు టిడిపి జనసేన బిజెపి ఇంటింటా ప్రచారం చేపట్టారు. సోమవారం మండలంలోని పెదలంక పంచాయతీ పరిధిలో వెలమపేట గ్రామంలో కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ ఎన్నికల గుర్తు కమలంపై ఓటు వేసి గెలిపించాలని, ఏలూరు పార్లమెంటు ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ఎన్నికల గుర్తు సైకిల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓట్లను రెండు గుర్తులకు వేసి గెలిపించమని ఇంటింటి ప్రచారం చేసి కరపత్రాలు పంపిణీ చేశారు .తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంగ్రాజు. శ్రీనివాసరావు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి. శ్రీనివాస్ చక్రవర్తి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు లంకా రత్నారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్ర ఆయుధమని , ఓటు హక్కు మన అందరి భవిష్యత్తు అని దానిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకొని మంచి ప్రభుత్వమును, మంచి నాయకులను ఎన్నుకోవాలని ఎంపీడీవో అశోక్ కుమార్ పేర్కొన్నారు. కొయ్యలగూడెం మండలంలో వేదాంతపురం, రామానుజపురం, నరసన్నపాలెం, సీతంపేట, సరిపల్లి ,బయ్యన్నగూడెం, గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్వీప్ జిల్లా నోడల్ అధికారి జిల్లా గ్రామ పంచాయతీల అధికారి వారి ఆదేశాల మేరకు సోమవారం కీర్తన కళాజాత ఏలూరు వారి బృందం చే ప్రజలలో చైతన్యము కల్పించుటకు ఓటింగ్ శాతం పెంచేందుకు కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాజాత సభ్యులు ఎం.విజయకుమార్,బి రాము, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి చెరువులను పరిశీలించిన సీఈవో

విశాలాంధ్ర-ముదినేపల్లి : రానున్న వేసవిలో మంచినీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు మంచినీటి చెరువులను ఏలూరు జడ్పీ సీఈవో కే ఎస్ ఎస్ సుబ్బారావు పరిశీలించారు. మండలంలోని శ్రీహరిపురం, కాకరవాడ, చేవూరు, దేవరం గ్రామాల్లోని వేసవిలో తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ మురళీ గంగాధర్‌రావు ఈవో పిఆర్డి డి.లక్ష్మీనారాయణ , ఎస్ఇ ఆర్ డబ్ల్యు ఎస్ ఎన్ వి వి సత్యనారాయణ, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఇ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోతో పేదలకు మేలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో ద్వారా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల. మేఘలా దేవి తెలిపారు. మండలంలో గవరవరం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మేఘాలా దేవి నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మేఘలాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పరిపాలన కొనసాగుతుందని, మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు ఎక్కువవుతున్నాయని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో జగన్ విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రం బాగుండాలంటే మరలా రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలని ఆమె తెలిపారు. ఉమ్మడి కూటమి పోలవరం శాసనసభ అభ్యర్థిగా చిర్రి బాలరాజు పోటీ చేస్తున్నారని, ఏలూరు ఎంపీ అభ్యర్థిగా పుట్ట మహేష్ యాదవ్ పోటీ చేస్తున్నారని గ్లాస్ గుర్తుకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కొత్త. రమ,తులసి,దేవి,ఉమా,ఝాన్సీ రాణి,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రంజక పాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర-నరసాపురం: ముఖ్యమంత్రి జగన్ పరిపాలన సులభతరం కోసం గ్రామ సచివాలయం, రైతు భరోసాకేంద్రం, హెల్త్ క్లినిక్ తీసుకొచ్చారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదు నూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని కొప్పర్రు గ్రామంలో 21వ రోజు ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచారంలో ప్రసాదరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చిన తర్వాత ఎన్నడూ లేని విధంగా కొప్పర్రు గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కాలేజి తీసుకొచ్చామన్నారు. పక్కనే సుమారు రూ.332 కోట్లతో ఆక్వా యూనివర్సిటీ నిర్మిస్తున్నామన్నారు.ఎన్ని ప్రలోభాలు పెట్టినా ప్రజలందరూ మద్దతు తమ పార్టీ కే ఉందన్నారు. ఈ ఐదేళ్లలో ప్రజాశ్రేయసు, ప్రజాసంక్షేమ కోసమే పనిచేసామన్నారు.

కూటమి ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలని ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం మండలంలోని లక్ష్మీపురం గ్రామం నుండి జీలుగుమిల్లి మీదుగా బుట్టాయిగూడెం బైక్ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన, బిజెపి, టిడిపి ఐక్యమత్యంగా ఉంటే గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరాటం రాంబాబు, జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, టిడిపి నాయకులు గంగిరెడ్ల మేఘలాదేవి, అక్కి శెట్టి బలరామకృష్ణ, బుదుపుటి చిరంజీవి, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, మండల ఉపాధ్యక్షులు కరిపోతు రాజుకుమార్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జన చైతన్యయాత్రను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా వరకు జరగబోయే జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని పీఆర్‌సిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం రామ వరం శివారు రంగవల్లి నగర్ వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగు ఎన్నికల నేపథ్యంలో కుల, మత, ధన, మత్తు ప్రలోభాలను ఎదిరిస్తూ ప్రత్యేక హోదాతో పాటు ప్రజా అజెండాను చాటుతూ నెల్లూరు జిల్లా తానంచర్ల గ్రామంలో ఏప్రిల్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి రోజున ప్రారంభమవుతుందన్నారు. ప్రకాశం, గుంటూరు, బాపట్ల, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు, ఉమ్మడి తూర్పుగోదావరి, అనకా పల్లి విశాఖ, విజయనగరం జిల్లాల మీదుగా సాగుతూ చివరకు మే 5వ తేదీ శ్రీకాకుళం జిల్లా బొడ్డపాడు గ్రామంలో కార్ల మార్క్స్ 206వ జయంతి రోజున ముగుస్తుందన్నారు. వందలాది కిలోమీటర్లు పొడవునా సాగే యాత్రలో బావ సారూప్యత కలిగిన శక్తులు, ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు పాల్గొని, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్‌సిఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, పిడిఎస్‌యు (వి) రాష్ట్ర నాయకులు కడితి సతీష్, ఏఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, ఏపీ ఆర్‌సిఎస్ డివిజన్ నాయకులు దేశెట్టి సురేష్, కర్నా కుల రామలింగేశ్వరరావు, డాన్‌శీను, దేవి, వెంకటస్వామి పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే నాక్ 'ఏ' గ్రేడ్ సాధ్యం

గైట్ మేనేజింగ్ డైరెక్టర్ కె.శశి కిరణ్ వర్మ

విశాలాంధ్ర - రాజానగరం : తమ కళాశాలలో బోధన చెప్పే అధ్యాపకులు,వివిధ శాఖల అధిపతులు, సిబ్బంది సమిష్టి కృషితోనే గైట్ కళాశాలకు నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (నాక్) ఎంం గ్రేడ్ గుర్తింపు లభించిందనీ గైట్ మేనేజింగ్ డైరెక్టర్ కె.శశి కిరణ్ వర్మ అన్నారు.మండలంలోని గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (గైట్) అటానమస్ కళాశాలకి ఇప్పటికీ మూడు పర్యాయాల్లో భాగంగా గతంలో తొలిసారి నాక్ ఎ,రెండో సారి నాక్ ఎం రాగ ప్రస్తుతం నాక్ ఎంం లభించిందని శశి అన్నారు. ఈ మేరకు సోమవారం పత్రిక ప్రకటనను విడుదల చేశారు.దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతు నాక్ పీర్ టీం గత నెల 27 ,28 తేదీల్లో గైట్ కళాశాలను సందర్శించి రెండు రోజుల పాటు కళాశాలలోని బోధన, మౌలిక వసతులును ప్రత్యక్షంగా పరిశీలించి వెళ్లారని చెప్పారు.కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, డాక్టర్ టీవీ.ప్రసాద్, డాక్టర్ టి.జయానంద కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎం ఎంఎస్ శర్మ, బోధన, బోధనేతర సిబ్బందిని విద్యార్థినీ విద్యార్థులను మేనేజింగ్ డైరెక్టర్ శశి కిరణ్ వర్మ అభినందించారు.

ఘనంగా అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అమలాపురం : ఐకాన్ స్టార్ అల్లు అర్జున్' జన్మదిన వేడు కలు పట్టణ అల్లు అర్జున్ ఫాన్స్ అసోసి యేషన్ అధ్యక్షులు వర్రే శేషు ఆధ్వర్యంలో స్థానిక గీతా ఆశ్రమయంఎ అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు బర్త్ డే కేకు కట్ చేసి అల్లు అర్జున్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, గోవులకు దాణా నిమిత్తం 5116 రూపాయలు ఆశ్రమం చైర్మన్ ఆకుల బాబికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు యేడిద శ్రీను, పడాల నానాజీ, కోక రాంబాబు, రవి, చరణ్, ప్రసాద్, రాంబాబు, మధు, మణికంఠ, శ్రీను పాల్గొన్నారు.

అజ్జరంలో తాగు నీటిపై అవగాహన

విశాలాంధ్ర - పెరవలి : మండలంలోని అజ్జరం గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమ వారం నీటి గంట కార్యక్రమం ఆవశ్యకతను పిల్లలకు వివరించారు. ఈకార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా వాటర్ బెల్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామన్నారు. నీళ్ళు ఎంత ఎక్కువ తాగితే అంత మంచిదని పిల్లలే కాదు పెద్దలు కూడా ఎక్కువ నీరు త్రాగితే మంచిదని అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా నీళ్ళు త్రాగేలా ఇంటిదగ్గర తల్లి తండ్రులు కూడా శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పాఠశాల వద్ద మూడు సార్లు వాటర్ బెల్స్ కొట్టించి నీళ్లు త్రాగించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుడు కాశీవిశ్వనాథం మాట్లాడుతు నీటి గంటకు విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చిందని దేశ వ్యాప్తంగా ఆరోగ్య భారతం దిశగా వాటర్ బెల్ మహొాద్యమం జరుగుతుందని, పిల్లలు ఇంటి దగ్గర నుండి పుస్తకాలతో పాటు వాటర్ బాటిల్ కూడా తెచ్చుకుంటున్నారని అన్నారు.పాఠశాలల్లో ప్రేయర్ బెల్,ఇంటర్ బెల్,లంచ్ బెల్,లాంగ్ బెల్ మాదిరిగా వాటితో పాటు వాటర్ బెల్ ప్రవేశపెట్టటం జరిగిందన్నారు.ఉపాధ్యాయుడు ప్రసాద్ మాట్లాడుతు ప్రతీ రోజు 5 నుండి 6 లీటర్లు నీరు త్రాగాలని ,నీరు త్రాగటం వలన శరీరంలోని చెడు మలినాలు బయటకు పోతాయని అన్నారు.

పెద్దిపాలెంలో టీడీపీకి ఎదురుదెబ్బ

వైసీపీలోకి 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెంలో టిడిపికి ఎదురు దెబ్బ తగిలింది. టిడిపి నుండి వైసీపీలోకి 50 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం గడప గడపకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ జాయినింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అనంత బాబు, హాజరయ్యారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు గడప గడపకు వెళ్లి ప్రజా సమస్య లను అడిగి తెలుసుకుని ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి ఎమ్మెల్యేగా నన్ను కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లొండ బాబు, దేవ లక్ష్మణ, దేవర రమేష్, చింతల రాజు, సేరు కృష్ణ, ఆకుల వీరబాబు, ఏడిద రెడ్డి నాయుడు, గానాల గంగాధర్ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరినీళ్లలో ఔషధ గుణాలు

విశాలాంధ్ర - దేవరపల్లి :శీతల పానీయాల కన్నా కొబ్బరి బొండాలు మిన్న వేసవిలో కొబ్బరి బండలపై ఆసక్తి చూపుతున్న ప్రజలు వేసవి ప్రారంభం కావడంతో గత రెండు రోజుల నుండి ఉష్ణోగ్రతల క్రమంగా పెరుగుతున్నాయి. దీనితో ప్రజలు ప్రయాణికులు వాహన సాధకులు దాహార్తి కోసం శీతలపానీల వైపు మొగ్గు చూపకుండా కొబ్బరిబొండాలపై ఆసక్తి చూపుతున్నారు .చల్లని శీతల పానీయాల వలన పురుగు మందు అవశేషాలు కెమికల్స్ ఉండటంతో ఆరోగ్యానికి హానికరమని వైద్యులు కూడా చెబుతున్నారు. దీంతో ఏ విధమైన హానికరం లేని పకృతి సిద్ధమైన స్వచ్ఛమైన కొబ్బరినీళ్ళ వైపే ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. కొబ్బరినీళ్ళలో ఔషధ గుణాలు జీర్ణశక్తి పెంపొందించే శక్తి ఉండటం వలన కొబ్బరిబొండాలు శ్రేష్టం ఉదయం 11:00 కాగానే ఎండ తీవ్రతకు దాహార్తి తీసుకోవటానికి రహదారి పక్కన సైకిళ్లపై అమ్ముతున్న కొబ్బరి బొండాలు వైపే ప్రజలు చూస్తున్నారు. ముఖ్యంగా వాహన సాధకులు కొబ్బరి బొండాలు ఉన్న సైకిళ్ళు వద్దకు వచ్చి రేటు అడక్కుండానే కొబ్బరిబండాలను త్రాగి సేద తీర్చుకుంటున్నారు. ఒకప్పుడు ఐదు రూపాయలే ఉండేవి క్రమంగా అందరూ కొబ్బరి బండాల వైపే చూస్తూ ఉండటం వలన ఐదు రూపాయల నుండి పది పది నుండి 15 రూపాయలు నిడకలగా కొన్నాళ్లు రేటు ఉండేది. గత రెండు సంవత్సరాల నుండి కొబ్బరిబండ్లాలు 20 నుండి 25 రూపాయలు పెరిగింది. ఒక లీటరు బాటిల్ ఖరీదు వంద రూపాయలకు అమ్ముతున్నారు. ఈ సందర్భంగా కొబ్బరి బొండాల విక్రయ వ్యాపారులు మాట్లాడుతూ రైతులు గతంలో మూడు రూపాయలకే ఇచ్చేవారని. అప్పట్లో కోతకూరి బొండానికి ఒక రూపాయి ఉండేదని, ఆ రోజుల్లో కేవలం ఐదు రూపాయలకే కొబ్బరి అమ్మేవారిని తెలిపారు. క్రమంగా కొబ్బరి రేటు చెట్టు మీదే 12 రూపాయలు కొనుగోలు చేస్తున్నామని, కోతకూలి రెండు రూపాయలుతో 15 రూపాయలకు గిడుతుందని, తాము వీలును బట్టి 20 రూపాయలు 25 రూపాయలకు అమ్ముతున్నామని అన్నారు. రోజుకి 100 బొండాలు అమ్ముతామని దీనితో అన్ని ఖర్చులు పోను ?500 మిగుతాయని వ్యాపారస్తులు తెలిపారు. జూన్ నెల ఆఖరు వరకు ఈ సీజన్ ఉంటాదని తెలిపారు. ఒక్కొక్క రోజు కొబ్బరి బొండాలు దొరికే పరిస్థితి కూడా ఉండదని వ్యాపారులు తెలిపారు. శీతల పానీయల కన్నా కొబ్బరి బొండాలే నిన్న అనే ఆరోగ్య సూక్తిని అందరు పాటించాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.

శ్రీ చైతన్యలో గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి శ్రీ చైతన్య స్కూల్లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులకు మేధాశక్తి పెంపొందించుకోవటా నికి విషయపరిజ్ఞానం క్రమశిక్ష ణకు విద్య ఎంతో దోదపడుతుంది అన్నారు. ప్రతి విద్యార్థి విద్యపై దృష్టి పెట్టి జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు తమ చైతన్య స్కూల్లో ఇలాంటి కార్యక్రమాలు జరగటం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జ్ఞాపి కలను సర్టిఫికెట్లను దేవరపల్లి సిఐ బాల సురేష్ అందజేశారు విద్యార్థులను సీఐ సురేష్ బాబు అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ కవిత ఆర్ఐ ఉదయ భాస్కర్ ఏజీఎం పార్థసారథి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

అందరూ నా మిత్రులే : పొన్నాడ

విశాలాంధ్ర - అమలాపురం : ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గాన్ని 700 కోట్ల నిధులతో అన్ని విధాలా అభివృద్ధి చేశానని ముమ్మిడివరం ఎమ్మెల్యే వైకాపా అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి ముమ్మిడివరంలో విలేఖ రులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో ఎన్నడూ జరగని అభివృద్ధి చేశానని, మత్స్యకారుల అందరి కష్ట సుఖల్లో పాలు పంచుకున్నానని పొన్నాడ సతీష్ అన్నారు. చదువుకు పెద్దపీట వేశానని ఎన్నికల్లో విజయం సాధిస్తే తీరప్రాంత మత్స్యకార గ్రామాల రూపురేఖలు మారుస్తానన్నారు తనకు కులమత భేదాలు లేవన్నారు. అన్ని వర్గాల ప్రజల్ని ఆదరించానన్నారు. తన వద్దకు ఎవరైనా నిర్భయంగా వచ్చి తమ సమస్యలను చెప్పుకోవచున్నారు. తన వద్ద ద్వారపాలకులు ఉండరని అంతా ఓపెన్ అన్నారు. తనకు ఎవరూ శత్రువులు లేరన్నారు. అందరూ నా మిత్రులేనన్నారు. తనపై పత్రికలు చాన్నాళ్ల లో వచ్చే వార్తలకు కూడా స్పందించన్నారు. ఏ విమర్శకు ఖండించలేదన్నారు. ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తానన్న విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనకు తొలిసారి టికెట్ ఇచ్చి ప్రోత్సాహించారన్నారు. ఐదేళ్ల తరువాత రాష్ట్ర విభజన జరిగాక తాను రాజకీయాల పట్ల విరక్తి చెందానని చెప్పారు. రాజశేఖర్ రెడ్డి మరణం తరువాత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకే వైకాపాలో చేరానని సతీష్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే అయ్యాక జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తాను మూడు సార్లు ముమ్మిడివరం నియోజకవర్గానికి తీసుకువచి అనేక పథకాలు మంజూరు చేయించానన్నారు. జనసేన నాయకుడు పితాని బాలకృష్ణకు టికెట్ రాకపోవటంతో వైకాపాలో చేరటం తనకు ఎంతోఅదృష్టం అన్నారు. బాలకృష్ణకు వైకాపా ప్రభుత్వం రాగానే మొదటి ఎమ్మెల్సీ బాలకృష్ణకి ఇస్తానని జగన్ హామీ ఇచ్చారని చెప్పారు.

నగదు పట్టివేత

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండల పరిధిలోని హనుమంతపురం అడ్డరోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా కారులో ప్రయాణిస్తున్న ఉయ్యూరుకి చెందిన శనగపాటి వెంకట బాలకృష్ణ వద్ద రూ. 79,520 ఎలాంటి రశీదులు లేకపోవటంతో సీజ్ చేశామని, సదరు నగదు సీజ్ చేసిన విషయం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి సమాచారం తెలిపారని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

నేడు పంచాంగ శ్రవణం

విశాలాంధ్ర-అవనిగడ్డ : లక్ష్మీనారాయణ స్వామి వారి దేవాలయంలో ఉగాధి పర్వదినం సందర్భంగా మంగళవారం సాయంత్రం 6 గంటలకు పంచాంగ శ్రావణ కార్యక్రమం జరుగుతుందని ఆలయ అర్చక బృందం సోమవారం తెలిపారు. దివి వాసుదేవ సీతారామకృష్ణచే పంచాంగ శ్రవణం జరుగుతుందని భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

బెట్టింగ్ ముఠాలకు అడ్డా కాకినాడ

ఎన్నికల ప్రచారంలో కొండబాబు

విశాలాంధ్ర - కాకినాడ : ప్రశాంత వాతావరణ నగరంగా పేరు గాంచిన కాకినాడ నగరాన్ని వైసిపి ఐదేళ్ల కాలంలో డ్రగ్స్, గంజాయి, రౌడీలు గుండాలు, భూకబ్జాలు, పేకాట క్లబ్బులు, బ్లేడ్ బ్యాచ్, క్రికెట్ బెట్టింగ్ ముఠాలకు అడ్డాగా కాకినాడ నగరాన్ని మార్చివేసి దోపిడీ పాలన సాగిస్తున్నారని, ఐదేళ్ల కాలంగా కాకినాడ నగరంలో కొనసాగుతున్న వైసీపీ అరాచక పాలనను తరిమి కొట్టడానికి కాకినాడ నగర ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక 34వ డివిజన్ బ్యాంక్ పేట నందు సోమవారం కొండబాబు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం కూటమి చేపట్టబోయే సంక్షేమ పాలన, ప్రజలకు అందించే సంక్షేమ పథకాలతో పాటు కాకినాడ నగరానికి చేపట్టే అభివృద్ధిని వివరిస్తూ సూపర్ సిక్స్ మేనిఫెస్టోను అందించి ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలు, మహిళలు, యువత, అడుగడుగునా కొండబాబుకు హారతులతో పూల మాలలతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలోనే ప్రశాంత వాతావరణము గల నగరంగా పేరు గాంచిన కాకినాడ నగరాన్ని వైసిపి ఐదేళ్ల పాలనలో డ్రగ్స్, గంజాయి, రౌడీలు, గుండాలతో కాకినాడ నగర పేరు ప్రఖ్యాతలను ప్రస్తుత పాలకులు నాశనం చేశారని, ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉద్యోగ యువతను ఆదుకోవలసిన పాలకులే అక్రమ సంపాదన కోసం కాకినాడ నగరాన్ని గంజాయి, క్రికెట్ బెట్టింగ్‌లకు అడ్డాగా మార్చడంతో ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత చెడు వ్యసనాలకు బానిస అయి గంజాయి, క్రికెట్ బెట్టింగ్ ముఠాల చేతుల్లోకి చేరి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకునేలా దోపిడి పాలన సాగిస్తున్నారని, మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైసీపీ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆంధ్ర రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన తెలుగుదేశం కూటమి అధికారంతోనే సాధ్యమని, ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అధికారం చేపట్టవలసిన పరిస్థితి నేడు రాష్ట్రంలో ఏర్పడిందని, రానున్న ఎన్నికలో కాకినాడ నగర ప్రజలు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఓటు అనే ఆయుధంతో వైసీపీ అరాచక పాలనకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, డివిజన్ నాయకులు పొంగా బుజ్జి, బంగారు సత్యనారాయణ, బోను శ్రీను, ఆలీషా, నక్కా సూరిబాబు, గబ్బర్ సింగ్, బచ్చు కృష్ణ, పొంగా సాయి, పొంగ సత్య, తేనల సుధారాణి, జనసేన నాయకులు చింతకాయల చిన్ని, పులుపుకూర శ్రీనివాస్, దొడ్డి చిన్నా, అప్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రబీపై అన్నదాతల ఆశలు

గ్రామాల్లో వరి కోత ప్రారంభం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : కపిలేశ్వర పురం మండలం అంబేద్కర్ కోన సీమ జిల్లా ఎన్ని ఒడిదుడు కులు ఎదురైనా వెన్నుచూపక ఏరువాక సాగించిన అన్నదాతల కష్టం ఫలించనుంది. చెమట చుక్క చిందించి నేల తడిపిన శ్రమకు తగ్గ ఫలితం దక్కే రోజు వచ్చేసింది. సాగునీటి కష్టాలు కూడా గట్టెక్కించిన రైతన్నలు స్వేద సేద్యంచేసిపంట లక్ష్మిని ఇంటికి తెచ్చే ప్రయత్నంలో ఉన్నారు. ముందుగా వరి నాట్లు వేసిన రైతులు వరి కోతలు ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ ఏడాది వాతావరణం అనుకూలించడం. తెగుళ్లు ఆశించడం పోవడంతో రబీ దిగుబడులపై అన్నదాతలు ఆశలు పెట్టుకున్నారు.

అనుకూలించిన వాతావరణం : రబీ ప్రారంభం నుంచి అన్నదాతలకు వాతావరణం అనుకూలించిందనే చెప్పవచ్చు. సాధారణంగా రబీ చివర్లో దోమపోటు, వివిధ రకాల తెగుళ్లు వరి పంటను ఆశించాయి. రబీ ప్రారంభం నుంచి తెగుళ్లు, పురుగుల ఉధృతి తక్కువగా ఉండడంతో రైతన్నలకు పురుగుమందులపై పెట్టే పెట్టుబడి గణనీయంగా తగ్గింది. దిగుబడి గత ఏడాదిని మించి ఉంటాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఎకరాకు సరాసరి సుమారు 50 నుంచి 55 బస్తాలు దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు భావిస్తున్నారు. గత ఖరీఫ్ లో దిగుబడి ఆశా జనకంగానే ఉన్నప్పటికీ, ఖరీఫ్ దిగుబడులను మించి, రబీ దిగు బడులు ఉంటాయని రైతన్నలు ఆశలు పెట్టుకున్నారు. వారి ఆశలకు అను గుణంగా వాతావరణం, పకృతి సహకరించడంతో అన్నదాతల ఆశలు మొలకెత్తుతున్నాయి.

ప్రారంభమైన వరి కోతలు : మండపేట, రామచంద్రపురం నియోజవర్గాల పరిధిలోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం, రామచంద్రాపురం, కే గంగవరం, కాజులూరు 99, మండలాల్లో 583 ఎకరాల్లో రబీ వరి సాగు చేపట్టారు. రాయవరం మండలంలో 14, 509, మండపేటలో 16,296, కపిలేశ్వరపురం 15,758 రామచంద్రపురంలో 18,120 కే గంగవరంలో 15,4 4 4 కాజులూరు మండలంలో 19,456 రబీ సాగు చేస్తున్నారు.క్లస్టర్ పరిధిలో సుమారుగా 90 శాతం మేర ఎంటియు 3626 (బొండాలు) రకాన్ని సాగు చేయగా, మిగిలిన 10 శాతం 11 21 (శ్రీ ధృతి) రకాన్ని, అరెన్నార్ 34449 తదితర రకాల్ని సాగు చేశారు. ఇప్పటికే పంట పక్వానికి రావడంతో వరి కోతలు సిద్ధంగా ఉన్నాయి. యంత్రాలతో కోతలు ప్రారంభించారు.

దోమపోటు లేదు : గతంతో పోలిస్తే ప్రస్తుత రబీలో దోమపోటు ప్రభావం లేదనే చెప్పాలి, దిగుబడులపై ఆశలు పెట్టుకున్నా. ఖరీఫ్ మాదిరిగానే రబీ రైతులను గట్టెక్కిస్తుందని ఆశిస్తున్నారు.

దిగుబడి బాగుంది : ఈ ఏడాది కనీస దిగుబడులకు డోకా ఉండదు. రబిల్లో తెగుళ్ల అంతగా ఆశించలేదు. తెగుళ్లు, పురుగులు పంటలను అంతగా ఆశించకపోవడంతో పెట్టుబడి ఖర్చు తక్కువగానే అయ్యింది. ఎకరాకు 55 బస్తాల వరకు దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. పక్వానికి వచ్చిన పొలాల్లో వరి కోతలు రైతులు ప్రారంభించారు.

తగ్గిన ఎండుమిర్చి దిగుబడి

విశాలాంధ్ర - దేవరపల్లి : అకాల వర్షాల వల్ల ఉత్పత్తి తగ్గిన పల్లంట్ల ఎండుమిర్చి రైతులు ఆవేదన దేవరపల్లి మండలం పల్లంట్ల ఎండు మిరపకాయలు అంటే ఎంతో ప్రీతి ఏ విధమైన పురుగు మందులు రసాయనక ఎరువులు వాడకుండా కేవలం సేంద్రియ ఎరువులు తోనే రైతులు మిర్చిని పండిస్తున్నారు. గత గత 60 సంవత్సరాల నుండి పల్లంట్ల కురుకూరు గ్రామాలకు చెందిన రైతులు ఎక్కువ శాతం మంది తమ పొలాలలో పచ్చిమిరపకాయలు ఉత్పత్తి చేస్తూ ఉంటారు. కేవలం దేశవాళీ రకం ఉత్పత్తి చేసి పచ్చడి ఎండు మిరపకాయలను ఎంతో శ్రమపడి ఉత్పత్తి చేస్తూ ఉంటారు. పల్లంట్ల గ్రామంలో సారవంతమైన నల్లరేగడి నేలలు ఉండటం వలన రైతులకు వరంగా మారింది మిరపకాయలతో పాటు పసుపు కంద పెండలం అరటి వంటి పంటలను పండించి ఈ రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారు కాలక్రమేణ పెండలం కంద పంటను కొంతవరకు తగ్గించి మిరపకాయలు పంటపై దృష్టిని రైతులు పెట్టారు జూలైలో నారుమలు వేసి సెప్టెంబర్ నెలలో మిరపకాయ నాటు వేసి రైతులు ఎంతో శ్రద్ధగా మిరప సాగు చేస్తున్నారు మార్చి నెల ప్రారంభంలో పంట చేతికి వచ్చి అమ్మకాలు ప్రారంభిస్తూ ఉంటారు ఇటీవల డిసెంబర్ నెలలో అకాల తుఫాను వలన పల్లంట్ల పరిసర గ్రామాలలో మిరప పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది ఉత్పత్తి 75 శాతానికి పడిపోయింది ఉన్న పంటను అమ్ముకోవాలంటే ఎంతో శ్రమ పడవలసి వస్తుందని అన్నారు దాదాపు 8 నెలలపాటు మిరప పంటపై దృష్టిని సారించిన రైతులకు ఈ సంవత్సరం దురదృష్టం ఎదురు వచ్చింది ఇదేవిధంగా కౌలు రైతులు కూడా ఉత్పత్తి తగ్గి ఎంతో నష్టపోతున్నారు వడ్డీలకు అప్పు తెచ్చి మిరప పంటపై పెట్టుబడి పెట్టామని ఈ సంవత్సరం అకాల వర్షం వల్ల మిరప తోటలు పండిపోయి ఉత్పత్తి తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు గత సంవత్సరం ఎండు మిరపకాయలు వీచే 800 నుండి 1200 రూపాయలు వరకు ధర పలికిందని తెలిపారు ఈ సంవత్సరం ధర 1400 రూపాయలు పలికినప్పటికీ ఉత్పత్తి లేకపోవడం వలన నష్టపోయామని తెలిపారు. పల్లంట్లో ఎండు మిరపకాయలు పచ్చడి కారానికి ప్రసిద్ధి చెందటంతో ఇతర జిల్లాల నుండి కూడా పల్లంట్లకొచ్చి కల్లాల వద్దనే ఎండు మిరపకాయలు కొనుగోలు చేసుకుని వెళ్ళేవారు. ఈ సంవత్సరం పల్లంట్ల ఎండుమిర్చి దిగుబడి లేకపోవడం వలన ఎండు మిరపకాయలకు వచ్చిన వినియోగదారులు తిరిగి వెళ్ళిపోతున్నారు. అక్కడక్కడ ఎండి మిరపకాయలు ఉన్న రేటు వీచే 1400 రూపాయలు ఉండటం వలన వినియోగదారులు చూస్తున్నారు.

వైభవంగా నూకాలమ్మ జాతర

విశాలాంధ్ర - మామిడికుదురు : మామిడికుదురు గ్రామ దేవత శ్రీనూకాలమ్మ జాతర మహోత్సవం ఆదివారం రాత్రి అంగరంగ వైభంగా జరిగింది. గరగ నృత్యాలు, చిత్ర, విచిత్ర వేషదారణలు, తీన్ మాన్ విన్యాసాలు, బాణాసంచా కాల్పులు, భక్తుల కోలాహలం నడుమ జాతర మహోత్సవం అధ్యంతం కనుల పండ గలా జరిగింది. వేలాది మంది భక్తులు జాతర మహోత్సవం పాల్గొన్నారు. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాల కాంతులు, పలు రకాల బెంగుళూరు పుష్పాలతో సర్వాంగ సుందరంగా ఆలంకరించారు. సోమవారం అమ్మవారికి భక్తులు నైవేద్యాలు చెల్లించారు. శుక్రవారం వరకు అమ్మ వారి జాతర మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.ఈ సందర్భంగా ఆలయం వద్ద పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

లక్ష్మీనారాయణ దత్త స్వామి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు, బ్రాహ్మణులకు సత్కారాలు

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం పట్టణానికి చెందిన దత్త ఉపాసకులు లక్ష్మీనారాయణ దత్త స్వామి ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాలు, బ్రాహ్మణులకు సత్కారాలు ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణులలో ఉత్తమ సేవలందించిన ప్రతి ఒక్కరికి తన వంతుగా ఏదో చిరు సత్కారం చేసి మరింత తమ సేవలను అందరికీ ఉపయోగపడేలా చేస్తానని, అలాగే సంఘ సంస్కర్తలైన పుర ప్రముఖులకు తన వంతుగా ఈ సత్కారాలు చేస్తున్నానని అన్నారు. ఈ పిఠాపురంలో నిత్యం దత్తాత్రేయ స్వామి వారు సంచరిస్తూనే ఉంటారని ఆ శ్రీపాద శ్రీపాల్లభుడు నివసించే ప్రదేశం మహా పుణ్యస్థలమని జీవితంలో ఒకసారైనా పిఠాపురం వచ్చి స్వామివారి దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని తెలిపారు. తనను వెన్నుండి నడిపించే ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం బ్రాహ్మణ సేవా పరిషత్ అధ్యక్షులు ఎలమంద్రీ సూర్యనారాయణ, పిఠాపురం పురోహిత సంఘం అధ్యక్షులు పొక్కులూరి నారాయణ సోమయాజులు, సరస్వతుల శ్రీకాంత్ శర్మ, లక్ష్మీ నారాయణ దత్త స్వామి తల్లిదండ్రులు, 45 మంది ఆలయ పండితులు వేద బ్రాహ్మణులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దర్శనానికి బారులతీరిన భక్తులు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడలోని పెద్ద మార్కెట్లో ఉన్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయం అమా వాస్య సందర్భంగా భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచి అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. సోమవారం పర్వదినాన అమావాస్య రావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు కాకినాడ నగర పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేస్తున్నామని ఈఓ ఎస్ సత్యవాణి తెలిపారు. అమ్మవారిని దర్శించుకునేందుకు అన్ని సౌకర్యాలను భక్తులకు మంచినీరు, చిన్నారులకు పాలు అందజేస్తున్నట్లు డీఈఓ పులి నారాయణమూర్తి తెలిపారు.

నూకాలమ్మకి పసిడి మంగళసూత్రాల బహుకరణ

విశాలాంధ్ర - రాజానగరం : మండలకేంద్రమైన రాజానగరం గ్రామంలో కోరిన కోర్కెలు నేరవేర్చే చల్లని తల్లిగా పేరుగాంచిన శ్రీశ్రీశ్రీ నూ కాలమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన ముచ్చకర్ల ములయ్య,జగ్గాయమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పసిడి మంగళసూత్రలు,వెండి కంఠం భరణం, మూలవిరాట్ విగ్రహానికి వెండి కిరీటాన్ని బహూకరించారు. వీటి విలువ దాదాపు మూడు లక్షల డబ్బే వెలు వరకు అయినట్లు దాతలు తెలిపారు.అలాగే ప్రతి ఏటా ఉగాది పర్వదినానికి రెండు రోజులు ముందు జరిపే శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయ తీర్థ మహొాత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభించారు.దీనిలో భాగంగా తొలిరోజు తాడిచెట్టు తీసుకు వచ్చి అమ్మవారి ప్రతిరూపంగా గ్రామ విధుల్లో ఊరేగించారు. అదే వృక్షంతో ఉయ్యాల ఏర్పాటు చేసి అమ్మవారిని ఊయలలో వేశారు.అలాగే రెండో రోజైన సోమవారం నుకాలామ్మ అమ్మవారి తీర్థ మహోత్సవ వేడుకలకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. దీంతో గ్రామానికి చెందిన భక్తులతో పాటు సమీప గ్రామాలు నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. దీంతో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జనసేన పార్టీ మహిళా సాధికార కమిటీ కో - ఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్నారు

ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-పెదపారుపూడి : రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు వైసీపీ శ్రేణులు ఇఫ్తార్ విందు వెంట్రప్రగడ, లక్ష్మీపురం మసీదులలో ఎంపీపీ గోగం సురేష్ పామర్రు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్ చేతుల మీదుగా సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన ఆశయముతో ముస్లిం సోదరులు రంజాన్ మాసం ఉపవాస దీక్షలు చేపట్టిన విషయం తెలుసుకున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆదేశానుసారంగా ఇఫ్తార్ విందును అందించినట్లు ఎంపీపీ వివరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు, గ్రామ సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, ఎంపీటీసీ చదలవాడ పద్మజ, మాజీ ఎంపీటీసీ కుమ్మరి రాజేష్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, నాయకులు మూల్పూరి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులకు దివ్య ఔషదం ఉగాది పచ్చడి

వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావు

విశాలాంధ్ర - నల్లజర్ల : తెలుగోళ్ళ పెద్ద పండుగ ఉగాది.. ఆ ఉగాది ప్రత్యేకం షడ్రుచుల పచ్చడే. ఆరోగ్య ప్రదాయినిగా ఉగాది పచ్చడికి ఓ ప్రత్యేక స్థానం ఉంది. రుతుమార్పులు కారణంగా వచ్చే అనేక వ్యాధులకు దివ్య ఔషదంగా ఉగాది పచ్చడి పని చేస్తుందని నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావు వెల్లడించారు. తెలుగు సంవత్సరాది ఉగాది పచ్చడికి మన ఆరోగ్యానికి ముడిపడిన పలు విషయాలను గురించి డాక్టర్ గంగాధరరావు సోమవారం పత్రికల వారికి వివరించారు. ఉగాది పచ్చడి తింటే ఆరోగ్యమని చెబుతూ, పచ్చడి లోని తీపి, చేదు, వగరు, పులుపు, కారం, ఉప్పు కలగలపే ఈ దివ్య ఔషద రహస్యమన్నారు.

ఉగాది పచ్చడిలో వాడే బెల్లం గురించి...

ముఖ్యంగా, ఉగాది పచ్చడిలో వాడే బెల్లం శరీరం లోని విష పదార్థాలను బయటకు పంపించడంలో సహకరిస్తుందన్నారు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, జింక్, సెలీనియం వంటి పోషకాలు ఫ్రీరాడికల్ డ్యామేజ్ నుంచి శరీరాన్ని కాపడతాయని, అలాగే రోగ నిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా రక్షిస్తుందన్నారు. బెల్ల లోని ఐరన్ రక్తహీనతను నివారిస్తుందన్నారు. దగ్గు, అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలకు బెల్లం పరిష్కారం చూపుతుందన్నారు.

వేపపువ్వు : ఉగాది పచ్చడిలో చేదు కోసం వాడే వేప పువ్వుకు పలు రకాలైన వ్యాధులతో పోరాడే శక్తి ఉందని ఆయుర్వేద శాస్త్రం చెబుతోందన్నారు. శరీరంలోకి చేరి అనారోగ్యాలకు గురిచేసే క్రిములను నాశనం చేయ డంలో వేపకు సాటి మరోటి లేదనడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదన్నారు. రక్తాన్ని శుద్ధిచేసి అనేక చర్మ వ్యాధులను నివారించడంలోనూ, మధుమేహులకు సైతం చక్కటి ఔషదంగా వేప పనిచేస్తుందన్నారు.

మామిడి పిందెలు : అదేవిధంగా, పచ్చడి లో వినియోగించే మామిడి పిందెలు గురించి వివరిస్తూ.. మామిడి పిందెతో పచ్చడికి వగరు, రుచి వస్తుందని, ఇందులోని విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహక రిస్తుందన్నారు. వేసవి వేడి వల్ల వడదెబ్బ తగలకుండా డీ హైడ్రేషన్ బారినపడకుండా కాపాడుతుందన్నారు. గ్యాస్ట్రిక్, ఛాతీలో మంట వంటి సమస్యల్ని తొల గించడంతో పాటు పొట్టను శుభ్రంగా ఉంచడానికి మామిడిలోని పీచు పదార్థం సహకరిస్తుందన్నారు.

కారం.. : చర్మ ఇన్ఫెక్షన్ తో పోరాడి రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు కారం కు వున్నాయని, అలాగే ఇందులో వుండే క్యాప్సైచిన్ అనే పదార్థం నొప్పి నివారణిగా పనిచేస్తుందన్నారు. బరువును తగ్గించడంతో పాటు ముక్కు దిబ్బడ నుంచి త్వరగా ఉపశమనం కలిగిస్తుందని వివరించారు.

ఉప్పు : వేసవి కాలంలో శరీరం డీ హైడ్రేషన్ బారిన పడే ప్రమాదం ఎక్కువైనా సందర్భంలో ఆ సమస్య నుంచి విముక్తి పొందాలంటే తగినంత సోడియం శరీరానికి అందించాల్సి వుందన్నారు. ఉగాది పచ్చడిలో వినియోగించే ఉప్పు నీరసాన్ని తరిమి కొడుతుంది.

చింతపండు : శరీరంలోని విష పదార్థాలను తొలగించేందుకు, తీసుకున్న ఆహారం లోని ఖని జాలను శరీరం సులభంగా గ్రహించేందుకు చింత పండు సహకరిస్తుందన్నారు. అజీర్ణం వల్ల కలిగే అసౌకర్యానికి చెక్ పెట్టడం, శరీరంలోని కొలస్ట్రాల్ ని తగ్గించడంలో దీని పాత్ర కీలకమన్నారు. షడ్రుచులు కలగలి పిన ఉగాది పచ్చడిని తప్పనిసరిగా సేవించాలని డాక్టర్ గంగాధరరావు పేర్కొన్నారు.